శ్రీ వేదవ్యాస కృత

గణేశ పురాణం



మూలం, వచనం

Chapter 1 – భృగు సోమకాంత సంవాదం

Section – వేదవ్యాసకృత గణపతి ప్రార్థన

1 – "శబ్దబ్రహ్మయై – వాక్కులకు ఛందోగణాలకూ అధిపతి – 'గణపతి' స్వరూపియైన 'బ్రహ్మనస్పతి'కి భక్తిపూర్వక నమస్కారము! సమస్త కార్యములకూ విఘ్నభయం నివారించే "విఘ్నపతి"కి నమస్కారము. మాకు సమస్త సంపదలనూ ఇచ్చే "లక్ష్మీగణపతి"కి, లక్షని కటాక్షించే మహా గజమునకు నమస్సులు! 'సిద్ధి'-ని కలిగించే యోగ జ్ఞానస్వరూపమైన 'బుద్ధీ'శునకు నమస్సులు. సమస్త దేవతాగణములకూ ప్రథముడైనవాడూ – 'అక్షర', బీజాక్షర, మంత్రరూపదేవతా గణాలకు ప్రథమ ఆరాధ్యుడైన 'ఓంకార' స్వరూపియైన "గణనాథున"కు నమస్సులు!"

2 – "ఓ బ్రహ్మరూపీ! జ్ఞానప్రదుడవు! ఓ విష్ణురూపీ సంపత్ప్రదుడవు! ఓ రుద్రరూపీ 'కర్మ'లను భస్మంచేసే వైరాగ్య స్వరూపుడవు! నీవే పరబ్రహ్మవు! సమస్త వేదరాశికీ అక్షరరూపియైన ఓ ఛందస్వరుడా! నీకివే నా నమోవాకములు! ప్రసన్నుడవుకమ్ము!"

Section — ప్రారంభం

1 – బ్రహ్మవిద్యాప్రదాయకుడైనటువంటి గణేశునకు నమస్కారము. విఘ్నములనే సాగరములను అగస్త్య ఋషివలే శోశింపచేయు గణపతికి మనసా నమస్కరించుచున్నాను.

2 – పూర్వం నైమిశారణ్యంలో శౌనకాది మహర్షులు లోకకళ్యాణార్థం పన్నెండు సంవత్సరాలపాటు జరిగే సత్రయాగాన్ని తలపెట్టారు. అందులో భాగంగా ప్రతిరోజూ సాయంసమయంలో సత్కథాశ్రవణం చేసేవారు! ఒకనాడు సత్కాలక్షేపం చేసే సంకల్పంతో ఆ యజ్ఞస్థలానికి విచ్చేసిన సూతమహామునితో ఇలా అన్నారు.

3 – "ఓ సూతమహాముని! నీవు సకల శాస్త్రాల పురాణాల సారం ఎరిగినవాడవు! సకల విద్యలకూ నిధివైన నీవంటి వక్త లభించటం జన్మజన్మంతరములలో చేసిన మహాపుణ్యం వలనగానీ జరగదు! మేమంతా అటువంటి నీ దర్శనమాత్రం చేత ధన్యులమైనాము! మా

మనస్సులను పవనమొనరించే భాగవత్కథలను నీనుండి వినాలన్న ఉత్సాహంతో ఉన్నాము. కనుక అట్టి పరమ కమనీయములూ, పవనకరములూ మంగళమయములైన భాగవత్కథలను మాకు శ్రవణానందముగా వినిపించి మమ్మల్ని కృతార్థులను చేయవలసింది!”

4 – అమోఘ తపస్సంపన్నులూ, నిగ్రహానుగ్రహ సమర్థులు అయిన ఆ ఋషుల ప్రశ్నను విన్న సూతుడిలా బదులిచ్చాడు.

Uvacha – సూతుడు

5 – “ఓ పరమపావనులైన మునిసత్తములారా! పావనమైన మీయొక్క ప్రశ్న సకల లోకాలకూ ఉపకరించేదీ, నన్నూ తరింపచేసేదీను! కనుక మీరు కోరినవిధంగా సత్కథా కాలక్షేపం చేయాలని నాకూ ఉత్సాహంగానే ఉన్నది!

6 – “ఓ పావనులారా! మద్గురువరేణ్యులైన వ్యాసమునీంద్రుల వారిచే రచింపబడిన అష్టాదశ పురాణాలనూ, అష్టాదశ ఉపపురాణాలను కూడా మా గురుదేవుల అనుగ్రహంతో ఆసాంతం నేర్చుకున్నాను. వీటిలో ముఖ్యమైన ఉపపురాణంగా చెప్పతగిన శ్రీగణేశపురాణాన్ని మీకు వినిపిస్తాను. ఈ పురాణంయొక్క విశేషమేమిటంటే ఇది అంతతేలికగా లభించేదికాదు! ఈ గాణేశుడిని స్మరణమాత్రంచేతనే విఘ్నములనే మంచుతెరలు ఆయన అనుగ్రహమనే సూర్యోదయంతో పటాపంచలైపోతాయి. విఘ్నపతి భక్తులకు తమ మనోభీష్టసిద్ధీ, సకలకార్యసిద్ధీ కలుగుతుంది.

7 – ఎన్నో జన్మజన్మాంతరాల పుణ్యంవల్లనే ఇటువంటి కథాప్రసంగం వినడం, చెప్పడం లభిస్తుంది. ఐతే నాస్తికులైనవారూ, శ్రద్ధారహితులూ ఎంతమాత్రం ఈ పురాణశ్రవణానికి అర్హులుకారు! ఈ గజాననుడు భక్తవత్సలుడు! అనంత మహిమోపేతుడు! నిత్యసత్య స్వరూపుడు. ఈయన నిర్గుణతత్త్వంగానూ, సగుణమూర్తిగాకూడా ఆరాధించబడుతున్నాడు. సకల వేదాలకూ, మంత్రాలకూ ఆదిలో వెలువడిన ప్రణవస్వరూపుడే గజాననుడు.

8 – ఈ వినాయకుని అట్టి ప్రణవస్వరూపునిగానే ఇంద్రాది సకల దేవతలూ తమ హృదయాలలో నిరంతరం ధ్యానిస్తూ ఉంటారు. ఈతడే అఖిల జగములకూ కారణమైనటువంటివాడు. ఆదిమధ్యాంతరహితుడు. త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు తమతమ కార్యభారాన్ని (సృష్టి స్థితి లయలను) ఈ గణేశుని అనుజ్ఞమేరకే

Chapter 12 - గజానన దర్శనం

1 – సూతమహర్షి ఋషులతో ఇలా అన్నాడు :

Uvacha — సూతుడు

2 – ఓ ఋషీశ్వరులారా! బ్రహ్మ చెప్పిన పై వాక్యాలను విన్న వ్యాసమునీంద్రుడు తన అంతరంగం ప్రశంతమవగా ప్రసన్నచిత్తంతో చతుర్ముఖుడిని తిరిగి యిలా ప్రశ్నించాడు.

Uvacha — వ్యాసుడు

3 – "ఓ చతురాననా! నీ అర్థవంతమైన ప్రశాంతమైన వాక్యాలను విని నా మనస్సుకు ఎంతో స్వాంతన కలిగింది! ఈ గజానన మంత్రాన్ని గతంలో ఎవరు అనుష్టించారు? వారు గజాననుడినుండి ఎట్టి అనుగ్రహాన్ని పొందారు? నీ అమృతవచనాలను వింటున్నకొద్దీ గజాననుడి లీలలయందు రుచి పెరుగుతున్నదేకాని తరగడంలేదు! ఈ గణేశుని గురించిన ఉపాసనాది విశేషాలను దయతో వినిపించి నన్ను కృతార్థుణ్ణి చెయ్యి! ఈ విషయంలో నీకన్నా సమర్థుడైన గురువు దొరకడం దుర్లభం!"

4 – అప్పుడు భృగువిలా అన్నాడు :

Uvacha — భృగువు

5 – "ఓ సోమకాంతమహారాజా! వినమ్రుడై వ్యాసమునీంద్రుడు అడిగిన ప్రశ్నకు బ్రహ్మ యిలా బదులిచ్చాడు.

Uvacha — బ్రహ్మ

6 – "ఓ వ్యాసమునీంద్రా! నీయొక్క శ్రద్ధాసక్తులకు నాకెంతో సంతోషమైంది. అనంతమైన పుణ్యవిశేషం వల్లనే నీకీ ఆసక్తి కలిగింది! నీయొక్క వినయమూ, సౌశీల్యతా నన్నెంతగానో అలరించాయి! యోగ్యుడూ, వినయగుణ సంపన్నుడూ అయిన శిష్యుడు కోరితే గురువైనవాడు తీర్చని సందేహమే ఉండదు!

7 – నాయనా! ఈ గజాననుడు సకల కార్యారంభములయందూ అవశ్యం పూజించతగినవాడు. అతని దయచేతనే సకల విఘ్నాలూ తొలగి, దుష్కరమైన కార్యాలు

కూడా అలవోకగా సిద్ధిస్తాయి. అలా గజాననుని అనుగ్రహం పొందనివారికి అడుగడుగునా కార్యసిద్ధికి ఆటంకాలు సంభవిస్తాయి!

8 – ఎందుకంటే సమస్త వేదమంత్రాలకు ప్రణవమే ఆది! ప్రణవరహితమైన మంత్రం నిరర్థకం. ఇక విఘ్నహరుడైన గణపతి సాక్షాత్తూ ప్రణవ స్వరూపుడే! పరతత్వ స్వరూపుడూ, పరబ్రహ్మరూపీ అయిన గజాననుడే సకల సృష్టీ అయివున్నాడు. వ్యక్త, అవ్యక్త రూపాలలో ఉన్న జగత్తంతా ఆయన రూపమే! సమస్త దేవతలూ, సిద్ధ, సాధ్య, గంధర్వ, రాక్షస, యక్ష, కిన్నర, కింపురుష గణాలు, మానవులూ వీరందరూకూడా గణేశుని స్వరూపమే అయివున్నారు.

9 – ఇక గణేశ ఉపాసననూ, దాని విశిష్టతను తెలియచేసే పురాతన గాథనొకదానిని చెబుతాను విను!

10 – పూర్వం ఒకానొకప్పుడు ప్రళయం సంభవించింది. భీకరంగా వీస్తున్న ఆ ప్రళయకాల ఝుం ఝుమారుతాలకు పర్వతాలు సైతం ఎగురకొట్టబడి ముక్కలు ముక్కలైపోయాయి! అప్పుడు ఉదయించిన ద్వాదశాదిత్యుల వలన ఆ జలం యావత్తూ ఎండిపోయింది. అప్పుడు ప్రళయాగ్ని చేత సర్వమూ భస్మీపటలమైంది. ఆ సమయంలో 'సంవర్తకము' మొదలైన మేఘాలు ఏనుగులు తొండములతో వర్షించినట్లు కుండపోతగా వర్షం కురిపించాయి. దీనివల్ల సృష్టియావత్తూ జలమయమైంది.

11 – అప్పుడు సకలజగత్తూ నశించిపోయింది. అతిసూక్ష్మరూపం ధరించిన గజాననుడు మాత్రం అణువుకన్నా అతిసూక్ష్ముడై అజ్ఞాతంగా ఉన్నాడు. చిరకాలం లోకాలన్నీ అంధకార బంధురంలో మునిగిపోయాయి! ఇలా చాలాకాలం గడిచాక ప్రణవనాదమూ, దానినుంచి పరబ్రహ్మ శబ్దబ్రహ్మగా ఉద్భవమైనారు! ఆ నాదమే క్రమముగా మాయావికారం పొంది, గజాననుడి రూపు సంతరించుకుంది! ఆ మాయావికారం పొందిన గజాననుని నుండి సత్వ, రజ, స్తమోగుణాలూ వాటినుండి బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులూ త్రిమూర్తులుగా ఉద్భవించారు. ఆ తరువాత త్రైలోక్య సహితమైన చరాచర జగత్తు యావత్తూ పుట్టింది!

12 – అప్పుడు త్రిమూర్తులు మాయయొక్క ప్రభావంవల్ల చిత్తభ్రాంతి కలవారై — 'తామెందుకు పుట్టిందీ, తమ కర్తవ్యం ఏమిటి?' అన్న విషయాలు తెలుసుకోవాలనీ, తమ పుట్టుకకు కారణుడైన ఆ గజాననుణ్ణి దర్శించాలనీ ఉత్సుకులైనారు.

Chapter 18 complete

Chapter 19 – కమలాపుత్ర వర్ణనం

1 – అప్పుడు భృగుమహర్షి ఆ తరువాతి కథాక్రమాన్ని సోమకాంతుడితో యిలా కొనసాగించాడు.

Uvacha – భృగువు

2 – "ఓరాజా! బ్రహ్మవద్దనుంచి పై కథావృత్తాంతాన్ని అంతావిన్న వ్యాసుడు ఇంకాయిలా పరిప్రశ్నచేశాడు.

Uvacha – వ్యాసుడు

3 – "ఓసృష్టికర్తా! పరమ శుభదాయకములూ, మంగళప్రదములూ ఐన గణేశభగవానుని లీలలను, మాహాత్మ్యమునూ ఎంతవిన్నా తనివి తీరటం లేదు! పాపహరమూ, సకలాభీష్టప్రదమూ ఐన గణేశుని గాధను యింకా వినగోరుతున్నాను" అన్న కృష్ణద్వైపాయనుడైన వ్యాసమునీంద్రునితో బ్రహ్మ యిలా అన్నాడు.

Uvacha – బ్రహ్మ

4 – "ఓ వ్యాసమునీంద్రా! దేవతలందరి పూజలను ప్రధముడిగా అందుకునే పరమ శుభాకరములైన వరద వినాయకుడి లీలవిశేషాలను నీ అభీష్టం మేరకు వివరంగా తెలియజేస్తాను శ్రద్ధతో ఆలకించు!

5 – పూర్వం **విదర్భదేశాన్ని భీముడు** అనేరాజు పరిపాలిస్తూండేవాడు. అతడు మహాబల పరాక్రమసంపన్నుడు. అనేకమంది రాజులను తన శౌర్యపరాక్రమములచేత వశంచేసుకుని వారిని సామంతులుగా చేసి వారు చెల్లించే కప్పం స్వీకరిస్తూ 'కౌండిన్య'మనే పేరుగల నగరాన్ని రాజధానిగా చేసుకొని పాలించేవాడు. ఆ రాజుకు బ్రహ్మాండమైన సైన్యం సర్వసన్నద్ధమై ఉండేది. దానధర్మములయందు వితరనకలిగి అడిగినవారికి లేదనకుండా యిచ్చే ఆయనను ఆశ్రయించి అనేకమంది వేదపండితులైన బ్రహ్మణులు జీవించేవారు.

6 – ఆరాజుకు **చారుహాసిని** అన్న పేరుగల సకల సౌందర్యసద్గుణ శోభితురాలూ, మహాపతివ్రతాయైన భార్యఉండేది. ఏలోటు లేకుండా సకల సంపదలూ అనుభవిస్తూన్న ఆ రాజదంపతులకు రాజ్యభోగాలు ఎన్ని అనుభవిస్తూన్న సంతానయోగం మాత్రం కలుగలేదు. ఆరాజు పుత్రసంతానాన్ని కోరి అనేక పూజలూ, వ్రతాలూ,దానధర్మాలూ ఆచరించినా ఏమాత్రం ఫలితం లేకపోయింది. ఎంతకాలం నిరీక్షించినా తమకు సంతానం కలిగే సూచనలేమీ కనిపించక, దిగులుతో కృశించసాగాడు. చివరకి తన మంత్రులైన మనోరంజనుడు, సుమంతులను పిలిచి వారికి రాజ్యభారాన్ని అప్పగించి, బ్రాహ్మణులయొక్క ఆశీస్సులను తీసుకొని స్వస్తిపుణ్యావచన పూర్వకంగా అనేక దానధర్మాలు నిర్వర్తించి అరణ్యాలకు బైలుదేరాడు. ఒక క్రోసుదూరం వరకూ సకల పరివారమూనూ తన వెంటరానిచ్చి, ఆతర్వాత వారిని వీడ్కొని పత్నీసహితుడై అరణ్యంలోకి వెళ్ళిపోయాడు. అలా చాలాదూరం నడిచాక అక్కడ ఒకచోట పెద్ద సరోవరాన్ని చూశాడు. రమణీయంగాఉన్న ఆ ప్రకృతి సోయగం ఎంతో నాయనానందకరంగా ఆహ్లాదజనకంగా ఉండటమూ, ఆ సరస్సుకు సమీపంలోనే ఒక ఋషియొక్క ఆశ్రమం ఉండటాన్ని చూచాడు. రాజు ఆ ఆశ్రమంలోనికి ప్రవేశించి దర్భాసనంపై ఆసీనుడై శిష్యగణములు వేదాధ్యయనం చేస్తుండగా దివ్యతేజస్సుతో వెలుగొందుతున్న విశ్వామిత్రమహర్షిని దర్శించాడు. భయవినయాలతో ఆ మహర్షి పాదాలకు సాష్టాంగ నమస్కారము ఆచరించి ఆ దంపతులు ఎదుట నిలిచారు. ఆ మహర్షి భూతభవిష్యత్ వర్తమానములు అన్నీ తెలిసిన త్రికాలజ్ఞుడూ సర్వజ్ఞుడై ఉన్నప్పటికీ ఏమీ తెలియనివానిలాగా ఆ రాజునిలా ఆశీర్వదించాడు!

Uvacha — విశ్వామిత్రుడు

7 – 'శుభమస్తు! సద్గుణసంపన్నుడైన సత్పుత్రుడు నీకు చిరకాలంలో కలుగగలడు! నీవేవరవో నీయొక్క వివరాలను నాకు తెలియజేయి! నీవెక్కడినుండి వస్తున్నావు? నీనివాసమెక్కడ? ఎందుకని ఇలా అరణ్యంలో సంచరిస్తున్నావు? ఈ వివరాలు ముందు నాకు చెప్పు. నీ బాధానివారణకు పాప నాశనమునకు మార్గం తెలుపుతాను!" అంటూ మందహాసం చేశాడు.

8 – అప్పుడు భీముడనే ఆరాజు తన యావదృత్తాంతాన్నీ యిలా తెలియచేశాడు.

Uvacha — భీముడు

Chapter 22 – భల్లాల వినాయక కధనం

తన పూర్వీకుడైన దక్షుని చరితనంతటినీ విశ్వామిత్రమహర్షి చెప్పగా విన్న భీమ మహారాజు యిలా అన్నాడు.

Uvacha – భీమరాజు

Meaning :

.1. "ఓ మహర్షిసత్తమా! మీ యొక్క అపారమైన కృపా విశేషం చేత మా పూర్వీకుడైన దక్షుని చరితాన్ని వినగలిగాను! ఐనా నన్నొక సందేహం పట్టి పీడిస్తున్నది. పుట్టుకతోనే మూక, బధిర, అంధత్వాలను సంతరించుకొని శరీరమంతా రోగాలతో దోషభూయిష్టుడై జన్మించిన దక్షుడు ఏ పూర్వపుణ్యంవలన ఆరోగ్యవంతుడైనాడు?ఈ మహర్షి శరీరంపైనుండి వీచిన వాయుస్పర్శ ఏవిధంగా అతడిని ఆరోగ్యవంతుడిని చేసింది? ఎన్నో సంవత్సరాలు గాఢతపస్సు చేసినా ముద్గలునికి ఎందుకని సాక్షాత్కారించలేదు? ఎత్తి శ్రమాలేక సులభంగా వల్లభ పుత్రునికి ఎలా ఈ దివ్య సాక్షాత్కారం లభించింది? ఇంతకీ పూర్వజన్మలో తన పుట్టుపూర్వోత్తరాలేమిటి?

2. ఈ నా సంశయ సమూహాన్నంతనీ తాము విచ్ఛేధన సలుపవలసింది. తాము సర్వజ్ఞులు, మూర్తీభవించిన అనుగ్రంలా వున్న తమరే నాకీ గణేశ కధామృతాన్ని పానం చేయించవలసింది. ఈ కధను ఎంత వింటున్నా నాకు తనివితీరటం లేదు!" వినయంగా ఆ రాజు చేసిన ప్రశ్నకు విశ్వామిత్రుడు అమిత ప్రసన్నుడై యిలా బదులిచ్చాడు.

Uvacha – విశ్వామిత్రుడు

Meaning :

3. ‘ఓ రాజా! సంశయాల నివృత్తికై నీవడిన ప్రశ్న ఎంతైనా తగియున్నది. ఆ వృత్తాంతాన్నంతా నీకు చెబుతాను సావధాన మనస్కుడవై ఆలకించు!’

Section – విశ్వామిత్రుడు రాజుకు ఇతిహాసమును వివరించుట

4. ఓ భీమరాజా! పూర్వం సింధుదేశంలో ప్రసిద్ధిచెందిన 'వల్లీ' అనే నగరం ఉండేది. ఆ పట్టణంలో ' ‘కళ్యాణ సంజ్ఞికుడూ' అనే పేరుగల ధనికుడైన వైశ్యుడుండేవాడు. వితరణతో అడిగినవారందరికీ లేదనకుండా దానధర్మాలు చేసేవాడు. డెవబ్రాహ్మణభక్తిలో సాటిలేనివాడు. అతనికి ఇందుమతి అన్న పేరుగల సౌందర్యవతియూ, మహాపతివ్రతయూాయైన భార్య ఉండేది

5. ఆ దంపతులకు గుణవంతుడూ, రూపవంతుడూ ఐన కుమారుడు జన్మించాడు. యధోచిత సంస్కారములు నిర్వర్తించి, పుత్రుని జనన కాలంలో బ్రాహ్మణుల సంప్రీతికై గోవులను, రత్నమాణిక్యాలనూ, అనేక దివ్యవస్త్రాలను దానమిచ్చాడు. జ్యోతిష్కులను సంప్రదించి ఆ పిల్లవానికి భల్లాలుడన్న నామకరణం చేసాడు.

6. ఆ పిల్లవాడు కూడా శుక్ల పక్ష చంద్రునిలా దినదిన ప్రవర్ధమానుడై ఎదగసాగాడు. బాల్యమ్నుంచే భగవద్భక్తి అతనికి సహజంగా అలవడింది. పూర్వపుణ్య విశెషంచేత గజాననుని పట్ల అతనికి గాఢానురక్తి ఉండేది. ఇలా వుండగా ఆ భల్లాలుడు తన తోటి బాలకులతో కలిసి ఒకనాడు అడవికెళ్ళాడు. అనేకరకాలైన ఆటలాడి, స్నానంచేసి ఒక నునుపైన రాతిని స్థాపించి దానికి ప్రాణప్రతిష్టచేసి శ్రద్ధగా దూర్వాంకురాలతోనూ, పువ్వులతోనూ ఆ గణేశుని మూర్థిని భక్తితో పూజించారు. అతని మిత్రులలో కొందరు ధ్యానమగ్నులై గణెశ నామాన్ని జపిస్తుంటె, మరికొందరు ఆనందంతో నాట్యం చేశారు. మరికొందరు మృదుమధురంగా గానం చేశారు. కొందరు కఱ్ఱ్లతోనూ, మామిడిచిగుళ్ళ తోరణాలతోనూ ఆ మూర్తికి ఒక చక్కని మంటపాన్ని ఏర్పాటుచేశారు. ఇలా ఆ బాలకులంతా చక్కని ప్రాకారాన్ని, దెవునికి మంటపాన్నీ, ఆలయాన్నీకూడా అత్యంత శ్రద్ధాభక్తులతో నిర్మించారు. ఫలపుష్పాదులను నైవేద్యంగా సమర్పించి ధూపదీపాలతో ఆ మూర్తిని

Chapter 30 – అహల్యాధర్షణం

Uvacha – నారదుడు

1 – "నాయనా! రుక్మాంగదా! నేనోసారి త్రిలోకాధిపతియైన ఇంద్రుణ్ణి చూడటానికి అమరావతీ నగరానికి వెళ్ళాను. అప్పుడు ఇంద్రుడు నన్ను మూడు లోకాలలోనూ సంతోషం కలిగించే ఆనందకరమై విషయం ఏమిటో ఆ వివరం త్రిలోక సంచారిని గనుక నన్ను చెప్పమని, ఉచిత సత్కారాలనందించి, ప్రశ్నించాడు.

2 – 'భూలోకంలో అత్యంత రమణీయకమైన ప్రకృతి పరిసరాలతో అనేక వృక్షాలతోనూ, లతలతోనూ, పక్షుల కుహూరవాలతో నయనానందకరంగా విలసిల్లుతూ గౌతమముని ఆశ్రమం! ఆ ప్రశాంత ఆశ్రమంలో అపూర్వ సౌందర్యరాశియైన అహల్యతో కూడిన గౌతమమునిని దర్శించాననీ, ఆమె సౌందర్యం లోకోత్తరమైనదనీ వర్ణాతాతీతమైనదనీ ఇంద్రుడెరిగున్న అప్సరసలకన్నా, లక్ష్మీ, పార్వతివంటి దేవతామూర్తులకన్నా అరుంధతి అనసూయలవంటి మహాపతివ్రతల సౌందర్యంకన్నా మిన్నయై, సూర్యుని పత్నులైన ఛాయ, సౌంజ్ఞలకన్నా, చివరికి కశ్యపప్రజాపతి భార్యయైన అదితికన్నా కూడా సౌందర్యవంతురాలనీ, అందచందాలాలో ఆమెకు సాటిరారనీ' దేవరాజైన ఇంద్రుడికి చెప్పాను.

3 – 'అటువంటి దివ్యసౌందర్యవంతురాలిని చూడగానే అఖండ బ్రహ్మచారినైన నాకుసైతం మనసు చలించిందనీ, ఇక గానము, భోజనపానాదులేవీ నాకు రుచించలేదనీ, నిద్రకూడా పట్టలేదనీ చివరికి బ్రహ్మచర్యవ్రతం భంగమౌతుందేమోనన్న భయంకలిగి వెంటనే అక్కడినుండి ఎకాయికి స్వర్గానికి వచ్చాననీ, అందుచేత ఆమెలేని స్వర్గం అలంకారంలేని అతివలా వుంటుందనీ' చెప్పి అంతర్హితుడనైనాను!

4 – ఓ రుక్మాంగదా! అలా నేను ప్రేరేపించి అంతర్హితుడనైనాక ఇంద్రుడు అహల్యను ఆమె రూపలావణ్యాలనూ పదేపదే తన మనస్సులో తలపోస్తూ మదనబాధ భరించలేనంత ఎక్కువకాగా తట్టుకోలేక మూర్ఛిల్లాడు. కొంతతడవాగాక లేచి

5 – 'మహర్షి వివరించిన ఆ అందాలరాశియైన గౌతముని పత్నిని ఎప్పుడు చూడగలనోకదా? ఆమె పొందును శీఘ్రంగా ఏ ఉపాయంచేత పొందగలను? నాకు కలిగే ఈ భరించరాని మధనతాపాన్ని ఎలా ఉపశమింప చేసుకోగలను? ఆమె ఆధరాలు చిలికించే సుధారసాన్ని ఎప్పుడు గ్రోలగలను? ఆమెను బిగియార తనివితీర ఎలా కౌగిలించుకోగలను? ఆమె లేని ఈ జీవితం నిరర్ధకమైనదే!' అని భావిస్తూ ఆమెనే హృదయాన స్మరిస్తూ కామరూపుడవటంచేత గౌతమముని రూపాన్ని ధరించి ఆయన ఆశ్రమాన్ని చేరుకున్నాడు! మహర్షి స్నాన అనుష్టానాదులకనీ స్నానపానాదులకై వెళ్ళేదాకా అనువైన సమయం కోసం వేచివుండి ఆయన వెళ్ళిన తరువాత కొంతసేపటికి కపటబుద్ధితో గౌతమముని రూపుదాల్చిన శచీపతి – గౌతమముని ఆశ్రమంలో ప్రవేశించి అహల్యను సమీపించి తనకు "మృదుశయ్యను ఏర్పరచ" మంటూ ఋషిపత్నియైన అహల్యను కోరాడు.

Uvacha – అహల్య

6 – అప్పుడా మునిపత్ని ఆశ్చర్యపోతూ "ఓనాధా! తమరు సంధ్యా అనుష్టానాలకని ఇప్పుడేకదా నదీతీరానికి వెళ్ళారు. తిరిగి ఇంతలో వచ్చేశారేమి? ఎన్నడూలేనిదీ, తపస్వులకత్యంత గార్హనీయమైన ఈ అకాల కామవాంఛ మీలో ఎలా పొడసూపింది? నిషిద్ధమైన దివారతిని కోరుతున్నారెందుకు?" అంటూ ప్రశ్నించింది

Uvacha – కపట గౌతమముని (ఇంద్రుడు)

7 – "ఓ ప్రియురాలా! స్నానార్థమై వెళ్ళిన నేను ఒక అప్సరసను చూశాను. దిగంబరిగా సరస్సులో స్నానంచేస్తున్న ఆమెను చూడగానే నాకూ కోరిక, సంగమేచ్ఛ కలిగింది. ఇక ఉండబట్టలేక వచ్చేశాను! కోరికతో ప్రజ్వరిల్లుతున్న నన్ను నీదరికి చేర్చుకొని నాకు

Chapter 35 – కదంబపుర గతవర్ణనం

Uvacha – వ్యాసమునీంద్రుడు

1 – "ఓ చతురాననా! ఆవిధంగా చింతామణితీర్థమహిమను వివరించి నారదమహర్షి అంతర్ధానం చెందాక రుక్మాంగదుడు ఏమిచేశాడు? తదుపరి కథావిధానమెట్టిది? నాకు వివరించండి!"

Uvacha – బ్రహ్మ

2 – "ఓ వ్యాసమునీంద్రా! అలా నారదమహర్షి **గణేశషడక్షరీ మహామంత్రోపదేశం** చేసి, 'చింతామణితీర్థాన్ని' ఆ తీర్థమహిమను వర్ణించి వెళ్ళిపోయిన తరువాత, తన తలపైనుంచి ఒక పెద్ద భారం తొలగినంత సంతోషించి, రుక్మాంగదుడు తనని వెదుకుతూ వస్తూన్న తన సేనాపరివారాన్ని చూశాడు. రాజుని అతని సైనికులు పోల్చుకోలేకపోయారు. స్వర్ణకాంతితో, మన్మధుడి సౌందర్యాన్నే తలదన్నేంత అందగాడైన తమ ప్రభువైన రుక్మాంగద మహారాజు, అలా కాంతిహీనుడై, వికృతరూపం ధరించి ఉండటాన్ని వారు అర్థంచేసుకోలేక అతడిని ఇలా ప్రశ్నించారు.

3 – "ఓ రాజా! నీజాడ తెలియక, నిన్ను అన్వేషిస్తూ అరణ్యాలు, నదులూ అన్నీ దాటి, ఆకలిదప్పుల బారినపడి అలసిసొలసి చివరకు నిన్ను ఇప్పటికి దర్శించగలిగాము. నీకీ దురవస్థ ఎలా సంప్రాప్తించిందో? ఆ వివరం మాకు తెలియజేయవలసింది" అంటూ కుశలప్రశ్న వేసిన ఆ పరివారానికి రుక్మాంగదుడు తాను దప్పికగొని వాచక్నవి ఆశ్రమానికి వెళ్ళి అక్కడ మంచినీటిని అర్థించిన వైనమూ, ఋషిపత్నియైన ముకుంద తనపై మరులుగొని తన పొందుగోరి బలవంతం చేయటమూ, తాను ఆమెను నిరాకరించినందుకు ప్రతిగా, ఆమె తనకు శాపమివ్వడమూ, అప్పుడు విధివైపరీత్యానికి ఖిన్నుడై దుఃఖిస్తున్న తనకు

దేవఋషియైన నారదమహర్షి ప్రత్యక్షమై, చింతామణిక్షేత్ర మహిమనూ అక్కడ స్నానంచేస్తే నాకు గల సమస్తచింతలూ తొలగగలవన్న ఉపాయం ఎరిగించటమూ అంతా పూసగుచ్చినట్లు వివరించి, తాను ఆ చింతామణి క్షేత్రానికి వెల్లదలిచానని చెప్పాడు.

4 – ఆ తరువాత పరివార సమేతుడై చింతామణి తీర్థమునకు వెళ్ళాడు. ఆ తీర్థాన్ని సందర్శించినంత మాత్రాన్నే ఆ రాజు తన రోగభూయిష్టమైన శరీరాన్ని పాము కుబుసం వీడినట్లు విడిచి, దివ్యదేహాన్ని పొందాడు.

5 – అప్పుడు ఆతడు పూర్వంలా బంగారువన్నె దేహంగలిగి ప్రకాశించాడు. 'ఆహా! నారదమహర్షి వాక్యాలు అక్షరసత్యాలుకదా!' అని మనస్సులో సంతోషాన్ని అనంతమైన ప్రశాంతిని పొంది, ఆ చింతామణి తీర్థంలో విధివిధానపూర్వకంగా పుణ్యస్నాన మాచరించి, అనేక దానాలను సైతం ఆచరించాడు. ఎంతో సంతోషంగా భక్తితో అక్కడ వెలసిన వినాయకుని అర్చించాడు. ఇలా అర్చిస్తూ ఉండగా సూర్యకాంతిని తలదన్నేటట్లున్న ప్రకాశం కళ్ళుమిరుమిట్లు గొలుపుతూఉన్న ఒక దివ్య విమానం అతని కంటపడింది. అందులో ఉన్న వైనాయక గణములు అప్సరసలతో, కిన్నర కింపురుష గణాలతో అలరారుతూ ఉండటాన్ని చూసి అందులోని వారిని 'ఓ దూతలారా! మీరెవరు? ఎవరి దూతలు? ఎక్కడినుండి విచ్చేశారు? మీ ఆగమనంలోని కారణమేమిటి? ఆ వివరాలు దయతో తెలుప'మంటూ ప్రార్థించగా, ఆ వైనాయక దూతలిలా అన్నారు.

Uvacha – దూతలు

6 – "ఓ రాజా! నీవు ధన్యుడివి! అనన్యభక్తితో చింతామణి తీర్థములో సుస్నాతుడవై, విధివత్తుగా విఘ్న నివారకుడైన గణేశుని అర్చించి సకలములైన దానాలనూ శ్రద్ధతో చేశావు. కనుక నీవు కోరిన అభీష్టము నెరవేరింది. చింతితార్థములన్నీ ఇచ్చేవాడు కనుకే ఆ దేవదేవునికి '**చింతామణి వినాయకుడ**'న్న ఖ్యాతి కలిగింది! త్రికరణశుద్ధిగా ఆత్మార్పణబుద్ధితో నీవు చేసిన ఆరాధన ఎంతో ఫలప్రదమైనది! అంతేకాదు ఆ అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన గణపతికి చేసే అర్చన, ఎంతో అనుగ్రహాన్ని ప్రసాదిస్తుంది. అందుచేతనే

Chapter 38 – వరప్రదానం

Uvacha – వ్యాసుడు

1 – "ఓ పద్మసంభవా! ఆ తరువాత జరిగిన గృత్సమదుని వృత్తాంతమును తెలుసుకొన గోరుతున్నాను. నాకు చెప్పవలసింది!"

Uvacha – బ్రహ్మ

2 – "ఓ వ్యాసమునీంద్రా! అప్పుడు సకల మునిగణాలు గృత్సమదుని గౌరవించి నమస్కరించారు. అప్పటినుంచీ సకల కార్యారంభములలోనూ చేసే గణపతి పూజలో ముందుగా ఆ మునికే నమస్కరించసాగారు. ఈరీతిగా ఎంతో ప్రఖ్యాతిని గాంచిన గృత్సమదుడు సునిశ్చితభక్తితో ఏకాగ్రచిత్తంతో గణేశునే ధ్యానిస్తూ ఉత్కృష్ట భక్తిని పొందాడు! ఇలా ఉండగా ఒకానొక సమయంలో పెద్దధ్వని అయేలా ఆ ముని తుమ్మినాడు. ఆ తుమ్ముధ్వనికి పర్వతగుహలు అదిరిపడ్డాయి క్షణంలో తన ఎదుట ఒక బాలకుడు కనిపించాడు. ఎఱ్ఱని దేహకాంతిని కలిగి పెద్ద ధ్వనినిచేస్తూ తేజోరాశితో కళ్ళు మిరుమిట్లు గొల్పుతూన్న ఆ బాలకుని చూసి భయంతో గృత్సమదముని గడగడావణికాడు.

3 – 'ఆహా! ఇదియేమి విపత్తు? ఈ పుత్రుడు గజాననునిచే యివ్వబడినాడా ఏమి?' అనుకుంటూ తిరిగి తేరిపారా ఆ పిల్లవానివంక చూడగా, సౌందర్యోపేతమైన ముఖారవిందంతో, పద్మరేకులవంటి విశాలనేత్రాలను కలిగి, బంగారు భుజకీర్తులతో, బాహుపురులు, దివ్యకిరీటము, పాదాలంకారాలను కలిగి, కటిప్రదేశంలో బంగారు మొలత్రాటిని ధరించి, నవమన్మదుడిలా ఉన్న ఆ బాలకుణ్ణి చూసిన ముని యిలా ప్రశ్నించాడు.

Uvacha – గృత్సమదముని

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/book/Ganesa+Puranam+Upasana+Khandamu

* * *